# పితృ దేవతలు - సంస్కారాలు



సంకలనం
ఎర్రోజు రామకృష్ణ



# మా పితృ దేవులు

స్వర్గీయ శ్రీ ఎర్రోజు సత్యనారాయణ గారి

*సంస్మరణలో.....*

# ముందుమాట

పితృకార్యముల ఆవ్యకత మరియు విధిగా నిర్వహించటానికి ప్రోత్సహించ చేసిన చిన్ని ప్రయత్న సంకలనమే ఈ *పితృదేవతలు–సంస్కారాలు*.

ఇందు పితృకార్యములు నిర్వహించడానికి కల ప్రాధాన్యతను వివరించడమే కాక పితృయజ్ఞ ఆసక్తి కలగిన అశక్తులు, వీలులేని పరిస్థితిలో నున్న ఇతర ఔత్సాహికులకు ఉపయోగకరమైన విధంగా విషయసేకరణ చేసి క్రమపద్ధతిలో కూర్చ ప్రయత్నించడం జరిగింది.

పితృకర్మలనాచరించడం పుణ్యం, అదియేకాక ఇతరుకు ఈ కర్మానుష్ఠాన మందు ఏవిధంగా నైనా సహాయ పడినా, కర్మానుష్ఠానానికి ప్రోత్సాహించినా పితృదేవులు సంతోషపడతారని శాస్త్రవచనం, అందుకే నాకు జన్మనిచ్చిన మా తండ్రిగారికి కృతజ్ఞతా పూర్వకంగా పితృ కర్మానుష్ఠాన అర్హులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, పితృదేవతలను తృప్తిపరచడం వల్ల తమ జాతకాలలో వున్న పితృ సంబంద దోషాల నుండి ఉపశమనానికి ఇందు ప్రోదిచేసిన నవరత్న కూర్పు సహాయకారికాగలదని విశ్వాసంతో, పితృదేవతల అనుగ్రహం పొందిన ప్రతి శ్రద్ధాలువు నిత్యసంతోషాన్ని, వంశవృద్ధి, ధనధాన్య పుత్రపౌత్రాదులు కలుతాయనడంలో ఎట్టి సందేహము లేదు.

నాకు జన్మనిచ్చి విద్యావంతుడిగా,వివేకవంతుడిగా తీర్చిదిద్దిన నా తల్లిదండ్రుల మరియు ఈ జన్మను సార్థకత గావించుకోవటానికి తమ అపార కృపను చూపిన మా గురువు గారి దివ్య చరణాలను సదా పూజిస్తూ, మా వంశఋషుల మరియు మా గురుపరంపర అనుగ్రహాన్ని సదా కాంక్షిస్తూ......

# పితృదేవతలు – సంస్కారాలు


1 పరిచయం

2 గరుడ పురాణము

3 పితృదేవతలు

4 జ్యోతిష్యము

5 అంత్యేష్ఠి సంస్కారములు

6 శ్రాద్ధములు

7 నిత్య కర్మలు

8 నైమిత్తిక కర్మలు

9 పితృ స్తోత్రాలు

# పరిచయం

"*అపుత్రస్య గతిర్నాస్తి*" పుత్రులు లేనివారికి పుణ్యలోకం లేదు. అను వేదవాక్కు కలదు,ఎందుకంటే పుత్రుడు అంత్యక్రియల నిర్వహించి, శ్రాద్ధ కర్మలనాచరించి ఉత్తమగతులు కల్పిస్తాడు కాబట్టి.

*మహాభారతంలో శాప గ్రస్తుడైన పాండు రాజు కుంతితో సంతానకాంక్షతో–*

"పురుషుడు దేవ, ఋషి, పితృ,మనుష్య ఋణములు పుట్టి యథాకాలవిధులు చేయడం వలన ఋణవిముక్తుడు కావలయును. అలా కాని వారికి పుణ్యలోకములు లేవు. యజ్ఞములు చేసి దేవతల ఋణమును, తపస్సు చేత, వేదాధ్యయనం చేత, బ్రహ్మచర్య వ్రతం చేత ఋషుల ఋణమును, శ్రాద్ధాది కర్మలు చేయడం, ఉత్తమ పుత్రులను పొందడం వలన పితృదేవతల ఋణమును, దయార్థ హృదయుడై మానవ ఋణమును తీర్చుకోవాలి." వీటియందు పితరుల ఋణం తప్ప తక్కిన మూడు ఋణముల నుండి విముక్తుడను అయ్యాను. దేహం నశించిన వెంటనే ఎల్ల ఋణములు తీరును. పితరుల ఋణం మాత్రం దేహం నాశనమైనను తీరదు.

ఇంకా....

పుత్రుడు మనల్ని "పున్నామ నరకం" నుంచి తప్పిస్తాడు – "పున్నామనరకం" అంటే "పునః" నామ "నరకం" అంటే మళ్ళీ మళ్ళీ 'నామం' తీసుకునే నరకం

అలానే ప్రతి తండ్రికి కూడా....

***పుత్రోత్సాహము తండ్రికి***
***పుత్రుడు జన్మించినపుడు పుట్టదు, జనులా***
***పుత్రుని కనుగొని పొగడగ***
***పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ***

*కుమారుడు పుట్టగానే తండ్రికి సంతోషం కలగదు. ప్రజలు ఆ కుమారుడ్ని మెచ్చిన రోజుననే నిజమైన సంతోషం కలుగుతుంది.*

పోటి ప్రపంచంలో పరుగు పెడుతూ అభివృద్ధి అని ఆచారాలను మరస్తే ఎండమావులు అనే అభివృద్ధి మనల్ని అందకారంలోకి నెట్టి జీవితాన్ని దుర్భరంగా మార్చడమే కాక జీవితం తదుపరి కూడా మానవున్ని అధోగతిపాలు చేస్తున్నాయి.

వీలు చూసుకొని చేసే వాటిని కాకుండా వీలు చేసుకొని చేయవలసిన కర్మాచారాల్లో ఒకటైన కర్మకాండకు సంబందించిన విషయాలను ప్రోదిచేసిన నవరత్న సంకలనమే ఈ ***పితృదేవతలు – సంస్కారాలు***

ఏ దేశంలో ఉన్నా ,ఏ హోదాలో ఉన్నా, ఏ పనిచేస్తున్నా మనిషి జీవిత పరమావధి సుఖవంతమైన జీవతం, ఇందులో మంచి భార్య , మంచి పిల్లలు,అవసరాలకు మించిన డబ్బు వీటి చూట్టూ పరిభ్రమించే ఇతర అవసరాలే మిగలినవన్నీ.... కానీ ఏవి కావలని మనిషి తాపత్రయంతో ఉన్నాడో తన ప్రమేయం లేకుండానే వాటికి దూరం అయ్యే పరిస్థితులలోకి నెట్టివేయ బడుతున్నాడు కారణం కర్మ భ్రష్టుడై విధిని వేధనగా భరితమైన శాపంగా అనుభవిస్తున్నాడు.

హిందూ సంప్రదాయం మనిషిని ఉన్నతంగా మలచటాని సుఖవంతమైన జీవితం అనుభవించడానికి ఏన్నో ఆచారాలను విధించింది. భోధాయన,అపస్తంభ,మన్యు సూత్రాలతో ఋషులు మనిషిని నిరంతరం అప్రమత్తున్నిచేయ ప్రయత్నించినా కానీ పాశ్చాత్య మత్తులో ఆచారాలపై నిర్లక్ష్యం మనిషిని అజ్ఞానపు అంధకారంలోకి తోక్కివేసి తనకూ, తన భావితరాల జీవితాలకు శాపంగా పరిణమిస్తున్నవి.

వేదదర్శితమే సైన్స్ అని నిరూపణ మౌతున్నది, కానీ మానవ మేధో పరిధిచే నిరూపించలేకున్న ఋషి దార్శిత వేద ప్రమాణాలను, ఆచారాలను అనుగమించిన వారి జీవనం సుఖవంతమౌతుంది అన్నది ముమ్మాటికీ సత్యం, ఏది ఎమైనప్పటికీ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను జీవించివున్నపుడు ఆరాధించి, తదుపరి శ్రద్ధతో శ్రాద్ధకర్మలను ఆచరించుట వల్ల మనకు వాళ్ళకే కాక మన పిల్లల భవిష్యత్తు బంగారుమయ మవుతుంది అనడంలో ఎటువంటి సందేహంలేదు.

దురదృష్ట వశాత్తు, కలి ప్రభావం వలన ఈ కలియుగంలో కంటికి కనిపించేదే సత్యం, అనుభవించేదే సుఖం అనే మోహాన్ని మానవ జాతి విశ్వసిస్తున్నది. శ్రాద్ధకర్మలు మానవ నిరూపితం కాని సూక్ష్మ శరీరధారులైన మానవులకు ఉత్తమ గతులు కల్పించుటకు నిర్ధేశించిన సంస్కారాలు, మనం వినియోగించే వస్తుసామాగ్రి కంటే మన చూపే శ్రద్ధాభక్తులు ప్రధానం. కాబట్టి మన వారి కోసం మనం శ్రద్ధతో చేసి తీరాలి. ఇంకా మన అవకాశాన్ని, వారి అవసరాన్ని బట్టి శ్రాద్ధకర్మాచరణలలో ఇతరులకు సహాయం చేయడం మహాపుణ్య ప్రదం.

# గరుడ పురాణము

పురాణాలు ప్రణవం నుండి పుట్టాయని సంస్కృత భాగవతంలోని పన్నెండవ స్కందం చెప్తుంది. వేదాలలో చెప్పబడిన విషయాలనే స్మృతులు, ఇతిహాసాలు, పురాణాలు మున్నగునవి పలు విధాలుగా విశదీకరిస్తున్నాయి.

గరుడ పురాణము అనగానే చాలామంది, అదేదో అశుభ పురాణ మనియు, ఎవరో చనిపోయినప్పుడే తప్ప వట్టి రోజులలో చదువకూడదనియు ఒక దురభిప్రాయము లోకములో నాటుకు పోయినది, కాని అది సరియైనది కాదు. ఇది విష్ణు మహత్యమును దెలుపు వైష్ణవ పురాణము.

నారద పురాణములో దీనిని గురించి –

*"మరీచే శ అణు వచ్మద్య పురాణం గారుడం శుభమ్. గరుడా యాబ్ర వీత్ ప అష్నో భగవాన్ గరుడాసనః"*

అని శుభమును గలిగించు పురాణముగా చెప్పబడినది .

గారుడ కల్పములో విశ్వాండము నుండి గరుడుడు జన్మించుటను, అతని చరిత్రమును, పురస్కరించుకుని ఈ గరుడ పురాణము వెలసేనని మత్స్య పురాణములో చెప్పబడినది. అగ్ని పురాణము వలెననే ఈ పురాణము గూడా విజ్ఞాన సర్వస్వమని చెప్పవచ్చును. దీనిలో అనేక విషయములున్నవి.

అన్ని పురాణములలో వలెనె దీనిలోను బ్రహ్మాదుల సృష్టి ,వారు చేసిన ప్రతి సృష్టి ,వంశములు, మన్వంతరములు, వంశములలోని ప్రసిద్దులైన రాజుల కధలు ఉన్నవి. యుగ ధర్మములు,పూజావిదానములు విష్ణుని దశావతారములు,అనేక ధర్మములు, ఆయుర్వేదము, చికిత్సా విధానములు, చంద శ్శాస్త్ర ప్రశంశ ,వ్యాకరణము ,గీతా సారాంశము మొదలగునవి అన్నియు వర్ణింప బడినవి.

అష్టాదశ పురాణాల్లో గరుడ పురాణానికి ఎంతో ప్రత్యేకత ఉంది ఇది విష్ణు మహత్యమును దెలుపు వైష్ణవ పురాణము విష్ణుమూర్తి వాహనమైన గరుత్మంతునికి ఒకసారి మరణానంతరం జీవుడు ఎక్కడికి వెళతాడు? ఆ జీవుడికి ఏయే గతులు కలుగుతాయి, తదితర సందేహాలు కలిగాయట. వాటన్నింటికీ విష్ణువే సమాధానాలు చెప్పి, గరుడుని సందేహ నివృత్తి చేశాడట.

గరుడుని కోసం చెప్పింది కాబట్టి దీనికి గరుడ పురాణం అని పేరొచ్చింది. అలాగే చనిపోయాక పాపులు దాటవలసిన వైతరణీ నది గురించి ఈ గరుడపురాణంలో స్పష్టంగా చెప్పబడినది .

ఆచార్యవాణి సంపుటములలో – పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహా స్వామి వారు పురాణముల గురించి మాట్లాడుతూ “గరుడ పురాణం పితృలోకాల గురించీ, మనిషి గతించిన తరవాత ఆత్మ సంతృప్తికై జరుపవలసిన శ్రాద్ధకర్మాదుల గురించీ చెప్తుంది. ఆ కారణం చేతనే శ్రాద్ధ కర్మల తర్వాత, పితృకార్యాల తరవాత గరుడపురాణాన్ని చదవటం పరిపాటి.”

**గరుడ పురాణం భారతీయ విజ్ఞాన సర్వస్వం:**

ఈ పురాణములో 2 ఖండములు ఉన్నవి ఈ కాండలొక దాని నుండి మరొకటి విస్తారంగా విభిన్నాంశాలతో వుంటాయి. అధ్యాయాల సంఖ్యలో కూడ పోలిక లేదు.

***పూర్వ ఖండము*** :

ఇందులో ఆచార్యకాండ లేదా ఖర్మకాండ అనే భాగం వస్తుంది.

***ఆచార్యకాండ లేదా ఖర్మకాండ:***

పూర్వఖండంలో బ్రహ్మాదుల ఆవిర్భావం, రాజుల కథలు, వ్యాకరణం, ఛందస్సు, యుగధర్మాలు, విష్ణువు దశావతారాలు వంటివి ఉన్నాయి. ఆచారకాండలో 240 అధ్యాయాలు ఉన్నాయి.

ఆచారకాండలోని అధ్యాయాలలో 14 పురాణ లక్షణాలపై, 48 వైద్యంపై,61 ధర్మశాస్త్రాలపై, 8 నీతులపై, 13 రత్నశాస్త్రంపై, 43 ఖగోళ, పదార్థతత్త్వ, వ్యాకరణాది విభిన్న విషయాలపై విజ్ఞానాన్ని ప్రసాదిస్తాయి.

***ఉత్తర ఖండము :***

ఇందులో బ్రహ్మకాండ (మోక్షకాండ) ప్రేతకాండ (ధర్మకాండ) అనే భాగాలు వస్తాయి .

ఉత్తర ఖండంలోని ప్రథమాధ్యాయంలో “ప్రేతకల్పం” అనే భాగం ఉంది. అందులో మరణానంతరం జీవుడు ఏం చేస్తాడు వంటి విషయాలుంటాయి, చనిపోయిన వారి ఆత్మ శాంతి కై చేయదగిన కార్యములన్నియు అందులో చెప్పబడినవి. కావున దానిని ఎవరైనా గతించినపుడు పది రోజులలో చదువుట ఆచారముగా నున్నది.

ఇంటిలో ఎవరైనా గతించినప్పుడు పఠించే ఈ అధ్యాయాల వల్ల మనం నిర్వర్తించే కర్మకాండను అర్థవంతంగా ఆచరించ ప్రయత్నిస్తామనే ఆశ, ద్వితీయాధ్యాయాన్ని ఎవరైనా, ఎప్పుడైనా చదువుకోవచ్చు ఈ ఖండంలోని ప్రథమ భాగము ప్రేత కల్పము అని చెప్పబడింది.

*ధర్మ లేదా ప్రేతకాండం:*

ప్రేతకాండలో 50 అధ్యాయాలు, ఇందులో  మృతి, జీవాత్మ మరణానంతర ప్రయాణం, కర్మ, కర్మ నుండి విడుదల – అనే విషయాలు కూలంకషంగా చర్చించబడ్డాయి.

ఇందులో మరణానికి ముందు కనిపించే శకునాలూ, నరకానికి మార్గమూ, ప్రేత జీవనమూ, నారకీయ శిక్షలూ, స్వప్న శకునాలూ, అపరకర్మకాండాదులూ మరే పురాణంలోనూ లేనంతగా వర్ణింపబడ్డాయి. కర్మకాండ విధింపబడింది. ప్రేతాలు చెప్పిన స్వీయకథలూ ఉన్నాయి. బౌద్ధుల ప్రేతకథ కూడ చెప్పబడడం విశేషం. సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే పరమశివాదులకు ఈ విషయాలను వివరించం వల్ల ఇది పరమ పవిత్రత నాపాదించుకున్నది.

*బ్రహ్మలేదా మోక్షకాండ :*

బ్రహ్మకాండలో 30 అధ్యాయాలు ఉన్నాయి

శ్రీకృష్ణ గరుడ సంవాదరూపంలోనున్న బ్రహ్మలేదా మోక్షకాండ ఉపాధి, మాయ, అవిద్యలను ఖండించి నిజమైన జ్ఞానాన్ని ప్రతిపాదిస్తుంది. మధ్వాచార్యుల ద్వైత సిద్ధాంతాన్ని బలపరుస్తుంది. గయాక్షేత్రం వర్ణనను అనిందాపూర్వంగా ఈ పురాణం చేసింది.

**పంచ మహా యజ్ఞములు**

“*యజ ఆరాధనే* ”, అను ధాతువు నుండి పుట్టినది యజ్ఞ శబ్దము పృధ్విలో పుట్టిన ప్రతి మానవుడును ప్రతి దినమును ఈ యజ్ఞములు ఆచరించ వలెను. ఈ యజ్ఞములు ఐదు 1 దేవ యజ్ఞము  2 పితృ యజ్ఞము 3 భూత యజ్ఞము  4 మనుష్య యజ్ఞము 5 బ్రహ్మ యజ్ఞము .

1 దేవ యజ్ఞము : దీనినే వైశ్వ దేవ మందురు . గృహస్థులు గార్హ పత్యాగ్నిలో దేవతల నుద్దేశించి చేయుదురు. బ్రహ్మ చారులైనచో లౌకికమైన అగ్ని లేనే అగ్ని కార్యము చేయుదురు.(గృహస్థులు చేయునది మాత్రమే వైశ్వ దేవము ) శూద్రులకు నమస్కారమే దేవ యజ్ఞ ఫలము నిచ్చును.

2 పితృ యజ్ఞము : ఇది తల్లి దండ్రులు లేనివారు చేయునది పితృ  వర్గమును, మాతృ వర్గమును చెప్పుచు స్వధాకారముతో జలముతో గాని , తిలలు గలిపిన జలముతో గాని తర్పణము చేయుటే పితృయజ్ఞము. తండ్రి లేని వానికే తర్పణము చేయు అధికార ముండును. తండ్రి జీవించి యున్నప్పుడు తల్లి లేని వానికి గూడ తర్పణము చేయు అధికారము లేదని కొందరి మతము

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pitrudevatalu+Samskaralu**

* * *